
{ పెద్దకథ }

# అమ్మచెట్టు ఆత్మకథ



—చిర్రావూరు అనసూయాదేవి

నేనెప్పుడు పుట్టానో తెలియదు గానీ నా వయసు మాత్రం దాదాపు 80 సంవత్సరాలు వుండవచ్చని విజ్ఞుల అంచనా. నాకు ఊహ తెలిసినప్పటి నుంచీ ఇక్కడే... ఇదే విధంగా నిలబడి వున్నాను. కాకపోతే ఇప్పుడు ఇదివరకంతటి దారుఢ్యం లేదు. చాలా ఆకులు పండి రాలిపోతున్నాయ్. పూత కూడా నిలవడం లేదు. బాగా పెద్దదాన్నైపోయాను. గానీ నా శక్తివంచన లేకుండా నన్నాశ్రయించిన వారికి చల్లని నీడని, గాలినీ అందిస్తూనే వున్నాను.

ఒక సర్కారు వారి ప్రసవాస్పత్రి కాంపౌండులో నా నివాసం. నేనున్న చోటుకి ఎదురుగానే లేబరు రూం ఉండడంవల్ల నాదగ్గరకు రకరకాల మనుష్యులు ఎల్లవేళలా వస్తూనే వుంటారు.

కూతుళ్లని ప్రసవానికి తీసుకువచ్చే తల్లులు, భార్యలను తీసుకువచ్చిన భర్తలు, కోడళ్లతో వచ్చిన అత్తలూ ఇలా అనేక రకాల మనుష్యులు. ధనవంతులు, బీదవాళ్లూ అనే భేదం లేదు. జాతి మత భేదాలు అంతకంటే లేవు.

ప్రతి వాళ్లనీ నాచేతనైనంత మటుకూ సేదదీరుస్తూనే వుంటాను. కానీ వారి బాధని 80 సంవత్సరాల నుంచీ చూస్తున్నప్పటికీ, ఎప్పటికప్పుడు కొత్తవారు వచ్చి తమగోడు వెళ్లబోసుకుంటూంటే నాకూ బాధగానే వుంటుంది. కొందరు నన్ను లక్ష్మీదేవిగా తలచి, పసుపు కుంకుమ తెచ్చి బొట్లు పెట్టి దణ్ణం పెట్టుకుంటారు—వాళ్ల తాలూకు వాళ్లకి సుఖప్రసవం కావాలని. 'కేరు' మని పసికందు ఏడ్పు వినబడగానే బాధలన్నీ మరిచిపోయి పరమానందంతో తలుపు దగ్గిరికి పరుగులు పెడతారు. అంతటితో వారి ఆందోళన అణిగిపోతుంది. వార్డులోకి వెళ్లిన తర్వాత, బాల్కనీ నుంచి నన్నూ, నా చుట్టూ కొత్తగా మూగిన జనాన్నీ తమాషా చూస్తారు. అందుకే నాకు ఒక్కొక్కసారి నవ్వొస్తూంటుంది. అయినా నా డ్యూటీ నేను చేస్తూనే వుంటాను. వాచ్‌మాన్‌కి షిఫ్టు వుంది. ఆయా నాగమ్మకి కొన్ని గంటల సేపే పని. నాకు మాత్రం 24 గంటలూ పూర్తిగా పనుంటుంది. నా చుట్టూ చేరే జనానికి కాలపరిమితి లేదు. వారికి ఆశ్రయం ఇచ్చి, చల్లని గాలితో సేదదీర్చాలి. ఇదే నా పని. నాకు జీతం, భత్యం లేదు. ఎవరూ ఒక కడివెడు నీళ్లు కూడా నాకు పొయ్యరు. (మరి ఎలా పెరిగానో ఏమో. ఇంతదాన్ని అయ్యాను.) ఇంకా పైగా నా ఒంటి నిండా సున్నపుబొట్లు పెట్టి నా చుట్టూ... అయ్యో... ఒక్కొక్కసారి నాపైన కూడా ఉమ్ముతుంటారు. అప్పుడు మాత్రం నాకు మహా చిరాకేస్తుంది. 'ఛీ. ఈ మనుష్యులకి కాస్తన్నా జ్ఞానం లేదు' అనుకుంటాను. పాపం... నాగమ్మ మాత్రం ప్రతి రోజూ నా చుట్టూ పడివున్న పులిస్తరాకుల్నీ, చెత్తా చెదారాన్నీ ఊడ్చి, శుభ్రం చేస్తుంది. కానీ సున్నపు బొట్లు పెట్టటం మాత్రం మానదు. ఐనా ఫరవాలేదు. ఆమె నా స్నేహితురాలు కదా! ఎప్పుడూ నోట్లో తమలపాకులు, పొగాకు కాడా నములుతూ అందర్నీ నోటికొచ్చినట్లు తిడుతూ తిరుగుతుందేగాని, ఆమె ఎంతటి త్యాగమూర్తి! ఆ విషయం నాకొక్కదానికే తెలుసు.

మొన్న ఆదివారం కొడుకొచ్చి ఆమెని పిలిచాడు. నా నీడలోనే కూర్చున్నారు గాబట్టి వాళ్ల సంభాషణంతా వినగలిగాను.

"ఇంకెందుకమ్మా నీకీ బాధ? అంత పెద్ద ఇల్లు, నౌకర్లూ నీకేమి తక్కువైందని? ఈ పాడు పని?"

'పోరా ఎదవా! నాకెందుకురా బంగళాలు, నౌకర్లూను? నువ్వేడున్నా సేమంగా వుండాలనే నాకోరిక. నాకాడ సరిపడదు గానీ నన్నిట్టా వుండనీ' అని తేలిగ్గా తీసిపారేసింది. కొడుకు బలే బావున్నాడు. నా కళ్లెదురుగా పుట్టి పెరిగినవాడు. వాడి పుటక నాకు బాగా గుర్తు. పాపం నాగమ్మ తల్లి చాలా ముసల్ది. కూతురికి కాన్పు కష్టమైందని విని ఒకే శోకాలు. నా అనే వాళ్లెవరూ లేని నాగమ్మ తల్లిని ప్రక్కనున్నవాళ్లే ఓదార్చారు. ఎట్టకేలకు అర్ధరాత్రి రెండు గంటలకి ఆపరేషన్ చేసి, పిల్లవాడిని బైటికి తీశారు. కానీ నాగమ్మకి ఇక పిల్లలు పుట్టకూడదని ఖచ్చితంగా చెప్పేశారు. మనవడిని చూసుకుని తెగ మురిసిపోయింది ముసల్ది. అంతసేపు ఏడ్చిన ఏడ్పుని ఎలా మరిచి పోయిందో? ఆ కొడుకుని నాగమ్మ ఎంతో అల్లారు ముద్దుగా పెంచింది. ముత్యంలాటి కొడుకుని, రత్నంలాటి నాగమ్మనీ వదిలి పెట్టి వేరెవర్నో పెళ్లిజేసుకుని వెళ్లి పోయాడు నాగమ్మ మొగుడు. పాపం... ఆ బాధనెలా భరించిందో ఉత్తమురాలు. ఒక్కమాటైనా అనలేదు మొగుడ్ని. కానీ జీవితంలో మొండి కెత్తింది. చెమటోడ్చి పనిచేసి కొడుకుని పెద్ద చదువు చదివించింది. పాపం. వాడూ మంచివాడే. 'అమ్మా! తెలిసో

తెలియకో నీ మనస్సుని బాధ పెట్టి వుంటే క్షమించవే. నీ కష్టార్జితంతో పెరిగి, కలెక్టరునై నిన్నిలా వుంచటం నాకు ధర్మమేనా? పోనీ లోకం ఏమనుకుంటుంది?'

"అరే లోకం ఏమనుకుంటే నాకేంరా? నువ్వు పెద్దకులంలో పిల్లని జేసుకున్నావు. నీకు నేను జనమ నిచ్చిన తల్లినే గావచ్చు. కానీ ఆ పిల్ల నిన్ను చూసి చేసుకుంది గానీ, నన్ను సహించలేదురా. నీకవన్నీ తెలవదు గానీ నన్నిట్టాగుండనీ!"

"అమ్మా! విజయ అలాంటిది కాదు"

'అవును. ఆ పిల్ల మంచిదే. అట్టాగే వుండనీ. మీ కాపురంలో ఏమాత్రం కలతలు రావటం సహించలేను. ఒకే కులవు అత్తా కోడళ్లకే కలవడం కష్టం. అందులో నాలాంటి అత్తా... గొప్పింటి కోడలు... నన్నిసిగించమాక. నువ్వు హాయిగా వుండు. ఫో.' అని కన్నీళ్లు తుడుచుకుంటూ బరబరా వార్డులోకి వెళ్లిపోతుంటే నిట్టూర్పు విడుస్తూ కొడుకు వెనక్కు తిరిగాడు. అందుకే నాగమ్మంటే, నాకు వల్లమాలిన అభిమానం. ఎన్నో ఒడిదుడుకులకు తట్టుకున్న నాగమ్మ, వాచ్‌మాన్ సులేమానూ నా దగ్గర కూర్చుని కష్టసుఖాలు చెప్పుకుంటూ వుంటారు. కష్టజీవి నాగమ్మ నన్ను ఆనుకుని కూర్చుని, తమలపాకులకు సున్నం రాసి పొగాకు చుట్టి నోట్లో తురుముకునేటప్పుడు అనుభవించే ఆనందం వర్ణనాతీతం. అదే ఆమెకు విశ్రాంతి సమయం. ఆ కొద్ది సేపూ ఏదో గంధర్వలోకంలో విహరించినట్లుంటుందామెకు. అటువంటి సమయాల్లో నేను కూడా బలంగా చామరం వీచుతా. ఆ చల్లని గాలికి అక్కడే పడుకుని నిశ్చింతగా కునుకుతీస్తుంది.

వాచ్‌మాన్ సులేమాన్ని అందరూ లంచగొండి అంటారు. డబ్బులివ్వందే ఎట్లాంటి వాళ్లకైనా గేటు తెరవడు. సులేమాన్ మాత్రం ఏం చేస్తాడు పాపం! ఎప్పుడు చూసినా నవ్వుతూ, నవ్విస్తూ, అమాయకుల్ని అదిలిస్తూండే సులేమాన్ ఇంట్లో పిల్లిలా వుండవల్సిందేనట. అతని రెండో పెళ్లాం రెహానా బేగం చాలా గయ్యాళిది. మొన్న నా ఎదురుగానే ఎన్నెన్ని మాటలన్నదనీ! "బద్మాష్! పెళ్లాం బిడ్డల్ని పోషించుకోలేని నీకు మూడు పెళ్లిళ్లెందుకురా? నా బాబు వుండి వుంటే తెలిసుండేది నీ పని..."

'ఉస్. అరవకే. నలుగురూ వచ్చే సమయం. చూడు వచ్చే విజిటర్సు మనల్నే చూస్తున్నారు' కుంచించుకుపోయాడు.

"సర్లే... నువ్వింటికొచ్చి ఎన్నాళ్లైంది? అక్కడంత మంది పస్తులు పడుకుని చస్తావుంటే ఇక్కడ నువ్వు మట్టుకు కుషీగా వుంటే ఏమర్థం?"

"అరే నాకు మాత్రం కుషీ ఎక్కడిదే? మీరంతా—నేనింటికి రాగానే పీక్కుతింటావుంటే ఎలా వత్తాను?"

"వచ్చిన పైసలన్నిట్నీ తాగుడికి తగలేసి వుట్టి చేతుల్తో వస్తే మా ఆకలి తీరే దెట్లా?"

"మీరు కూడా కష్టపడండొసే మీ పిల్లలకి ఏదోలా బతకటం నేర్పండి అంటే విన్నారా?"

"అల్లా! అల్లా ఇదేమి అన్యాయం? ఇందుకే నా బాబుండాలనేది. బురఖాలో వుండే మేము బజారెల్లి చాకిరీ చెయ్యాలంట! 'మీ పిల్లలు' అంటున్నావు. నీకు లేరా? 18 మంది పిల్లలు? ఆళ్లని మంచి దోవలో పెట్టడం నీవని కాదూ?" ఆక్రోశంతో అరిచింది రెహానా.

"ఆళ్లొట్టి రౌడీ ఎదవలైనారు గదే!"

"అద్గదే వద్దంటా నువ్వాళ్లని సీదాగా పెంచి, సక్కంగా సదువు జెప్పించి వుంటే ఇంత జులాయి వెధవలయ్యేవాళ్లేనా? అహ... నాకు తెలీకడుగుతాను నీకెందుకయ్యా పజ్జెనిమిది మంది పిల్లలు?"

"అరే. నన్నేమి చెయ్యమంటావే? ఒక పెళ్లాంతో సరదాగా మాట్లాడితే ఇంకో దానికి కోపం. ఇంకొక దానితో షికారు కెళ్తే మూడో దానికి కోపం. ఒక్కొక్కరి అలకా దీర్చి ఎనక్కి తిరిగి చూసే సరికి పజ్జెనిమిది మంది పిల్లలు క్యూలో నుంచుండిరి. అందులో నా తప్పేముంది?"

"సిగ్గులేక పోతే సరి! ముగ్గురు పెళ్లాలని పెళ్లాట్టమే తప్పని తెలీలా? సంజాయిషీ కూడానా? చేసిన తప్పులు సాలక తాగుడొకటి నేర్చి, అల్లాకి మరీ ద్రోహం చేస్తన్నావే? నువ్వెట్టా బాగుబడతావయ్యా?"

"రెహానా! నీతోడుగా చెవుతున్నా... నాకు తాగాలని ఎప్పుడూ అనిపించదు. కానీ ... మీ కష్టాలని, పిల్లలు పెట్టే చికాకుల్నీ నా దరిద్రపు బతుకునీ తలుచుకుంటే బాధ భరించలేక, దాన్ని మరిచిపోవాలని..."

"ఛీ. మాట్లాడమాక... నా కొళ్లు మండుతుంది. కష్టాలొస్తే తెలివిగా తీర్చుకోవాలిగానీ, ఉన్న నాలుగు పైసల్తో తాగి, బజార్లో తూలి పడితే కష్టాలు పోతయ్యా? ఇదేమి న్యాయం? నువ్వు జెప్పేవన్నీ అబద్ధాలే. ఈ మద్దెన నీ రాబడి బాగా ఎక్కువైందని విన్నాను. తే పైసలిటు పడెయ్. నిన్నట్నుంచీ పిల్లలు పస్తు."

"ఎక్కడివే రెహానా డబ్బులు? ఇది వరకు పావలా ఇచ్చే వాళ్లు కూడా ఇప్పుడు పది పైసలే ఇస్తున్నారు. కొందరస్సలివ్వటం లేదు. చీటీ చూపించి ఎళ్లిపోతున్నారు. రెకమెండేషన్ వాళ్లు కూడా బాగా పెరిగిపోయారే..."

"మాటలు బాగానే నేర్చావ్ గానీ, నీ మూడో పెళ్లాం మెహర్‌కి నిన్నట్నుంచీ ఒంట్లో బాగులేదు. చాయన్నా తెచ్చి పొయ్యాల. పైసలిటు పడెయ్. చాలా ఆలశ్యం అయ్యింది."

వెధవ! లేదు లేదంటూనే ఐదు రూపాయలు తీసిచ్చాడు. "ఇదిగో. నీ సంపాదన బాగానే వున్నట్టుంది. నీ తాగుడు కాస్తమాని, మమ్మల్ని గమనించు. నీకు పుణ్యముంటుంది. నువ్విట్టా ఇంటికి రాక, డబ్బులివ్వకపోతే, తలా ఒక దిక్కుకి పరుగెత్తుకెళ్లి, నీ పేరు రచ్చ కీడుస్తాం. ఇప్పటికే నీ కూతుళ్లూ, కొడుకులూ చెడు దోవలు పట్టి పోతున్నారు. బుద్ధుంటే వాళ్లని మార్చుకో. నువ్వెప్పటికైనా బాగుపడతావనే నమ్మకంతోనే ఆళ్లని నేనదుపులో పెడుతున్నా జాగ్రత్త. నీ ధోరణి మార్చుకోక పోతే ఇక మేము బజార్న బడతాం."

దాని హెచ్చరికకి నోరు వెళ్లబెట్టి అలాగే చూస్తూ నిలబడి పోయాడు సులేమాన్. ఎంతమంది విజిటర్సు తప్పించుకుపోయారో గానీ, ఒక ముసలమ్మని పట్టుకునేశాడు.

"ఏందమ్మోయ్! బుడ బుడా జొరబడి పోవటమే? పైసలు పడెయ్" గదమాయించాడు.

'ఓరి నా తండ్రీ... పానున్నదయ్యా!' అని బోసి నవ్వు నవ్వుతూ వెళ్లిపోయింది.

వీళ్లని చూస్తుంటే నాకు కాలం గడవడమే తెలియదు. రెహానా బేగం వచ్చినప్పుడల్లా నాకొక డ్రామా చూసినట్లుంటుంది. అదొచ్చి చివాట్లేసిపోతే ఓ పదిరోజులు ఇంటికి సరిగ్గా పోతాడు. తర్వాత మళ్లీ మామూలే. తాగి ఎక్కడన్నా పడుంటాడు. వారం పదిరోజులు చూసి పాపం రెహానా మళ్లీ వస్తుంది. ఇలాగే సాగిపోతోంది వాడి జీవితం. అతను మంచి వాడే. కానీ ఇంట్లో పెళ్లాలు ముగ్గురూ ఎప్పుడూ పోట్లాడుకుంటారు. పిల్లల గోల సరేసరి. మురికి సందులోని చిన్న ఇంట్లో, ఇంత గందరగోళంలో వుండలేక పారిపోతూ వుంటాడు. రెండు రోజులు ఇంటికి వెళ్లక పోయే సరికి పెళ్లాలు ముగ్గురూ ఒకటౌతారు. ఒకళ్ల నొకళ్లు ఓదార్చుకుంటారు. ఉన్నదేదో పిల్లలకు వంచి పెట్టి ముగ్గురూ పస్తులుంటారు. పెద భార్యకి కడుపు నొప్పి రోగంట. బాగా తినాలని డాక్టరు చెప్పాడుట. ఆమెకు ఏడుగురు పిల్లలు. రెండో భార్య రెహానా. చాలా అందగత్తె. ఇద్దరు పిల్లలతో ఆపుకొని, ఆరోగ్యంగానూ, హుందాగానూ తిరుగుతుంది. ఏమీ తినకపోయినా, దానందం మాత్రం తగ్గదు. బజారు పనంతా అదే చేస్తుంది. ఇక మూడోది అతి నాజూకు. ముట్టుకుంటే కందిపోతుందేమో నన్నంత సున్నితంగా వుంటుంది. ఒంట్లో నెత్తురు లేకపోవడం వల్ల అంత కళగా వుండదు గానీ, ఒకప్పుడు రాజకుమార్తెలాగా వుండేది. ముప్పయ్యేళ్లు నిండినయ్యో లేదో గానీ తొమ్మండుగురు పిల్లలు. ఏ జబ్బైనా పిలిస్తే పలికేంత దరిదాపుల్లో సంచరిస్తూ వుంటుంది. ఈమధ్య కాస్త బుద్ధి కూడా చలించిందిట. ఒంట్లో చుక్క నెత్తురు కూడా లేదుట. ఎక్కువగా మంచం మీది నుంచి లేవటం లేదుట. వాళ్లంతా ఈ ఆస్పత్రిలోనే పురుడు పోసుకున్నారు. ప్రతిసారీ అనుకునే దాన్ని. 'సులేమాన్ మొదటి పెళ్లానికి ఇదే ఆఖరు సారి' అని. కానీ మొన్న మొన్నటి దాకా రెహానా తప్ప—ఇద్దరూ పోటీ లేసుకుని వస్తూనే వున్నారు. ఆఖరుకి చిన్నదైనా మెహరే గెలిచింది. అలిసిపోయింది. మంచమెక్కింది. దాని పిల్లలు మరీ చిన్న వెధవలు. సంవత్సరానికొకసారి అందరూ తల్లితో వస్తారు. నా చుట్టూ జేరి ఒకటే అల్లరి, ఏడుపు. దరిద్రుడికి ఆకలెక్కువ. అన్నట్లు వాళ్ల కెన్ని రకాలు కొని పెట్టినా ఇంకా కావాలని ఏడుపు లంకించుకుంటారు. ఇటువంటి సంసారంతో అలిసి పోయి, బాధ్యతలనుండి దూరం కావటం మొదలు పెట్టాడు సులేమాన్.

ఆ ఆస్పత్రిలో పనిచేసే డాక్టర్లు, నర్సులు, ఆఫీసులో పనిచేసే వాళ్లూ అందరికీ రకరకాల కథలున్నాయి. కానీ, ఆఫీసుకీ, నాకూ చాలా దూరం. వాళ్లు కూడా నా వైపు అంతగా కన్నెత్తి చూడరు. ఎందుకంటే నా చుట్టూ ఎప్పుడూ జనం మూగి గోల గోలగా వుంటారు. నర్సులూ, డాక్టర్లూ మాత్రం నన్నప్పుడప్పుడు పరామర్శించి పోతుంటారు. వాళ్లల్లో కౌసల్య అనే నర్సుకి చాలా పెద్ద కథ వున్నది. ఐనా మనకెందుకు లెండి... ప్రతివాళ్ల గురించీ నేనిలా మీకు చెప్పేస్తే ఇంటి గుట్టు రచ్చకెక్కించిన దాన్ని కానూ? కాబట్టే అన్నిటికీ సాక్షీ భూతంలాగా చూస్తూ నిలబడి వుంటాను. నాకు నోరు లేదు కదా అని వాళ్లునన్నంతగా పట్టించుకోరు. కానీ నాకూ మనస్సుంది గదా! ఎప్పుడైనా ఇలా బైటపడవలసి వస్తుంది. ఇవాళెందుకో నా మనస్సు విప్పి అందరితో సరదాగా వుండాలనిపిస్తోంది. నాగమ్మ పడీ పడీ నా చుట్టూ శుభ్రం చేస్తుంటే ఏమిటో అనుకున్నాను. ఎవరో కొత్త ఆర్.ఎం.ఓ. వస్తున్నదట. ఎంతో మంది ఆర్.ఎమ్.ఓ.లను చూశాను. కానీ డాక్టర్ వసుంధరలాటి ఆమెను చూడలేదు. ఎంతటి సౌమ్యురాలు! ఆమె కూతురు రంజని కూడా చాలా మంచి పిల్ల. ఆమెకీ ఒక కథ వున్నది. రంజని ఒక క్రిస్టియన్ డాక్టరుని ప్రేమించింది. కాని ఆ అబ్బాయికి ఈమెని చేసుకునే ధైర్యం చాలక తల్లిదండ్రులని ఎదిరించలేక రెజీనాని పెళ్లి చేసుకున్నాడు. అప్పటి నుంచీ రంజని బాగా చదువుకుని డాక్టరై ఇక్కడే కొన్నాళ్లు పనిచేసింది కూడా. మానవసేవనే తన జీవిత పరమావధిగా చేసుకుని జీవచ్ఛవంలా తిరుగుతున్న కూతుర్ని చూసి కుమిలిపోయేది వసుంధరా డాక్టరు. ఆమె భర్త కూడా ఎంతో మంచివారు. ఏదో ఆక్సిడెంట్‌లో కాలు పోయి వీల్ చైర్లోనే వుండేవారు. అప్పుడప్పుడూ నా నీడలోకి కూడా వచ్చేవారు. నా కొమ్మల మీద నివసించే పక్షులంటే ఆయనకి చాలా ఇష్టం. వాటిని ఎన్నోరకాల ఫోటోలు తీశారు. నన్ను కూడా. ఇప్పుడెక్కడున్నారో?

* * *

సాధారణంగా ఆర్.ఎమ్.ఓ.లు ఎవరొచ్చినా, ఎవరు పోతున్నా నా నీడలోనే వాళ్లకి పార్టీ ఇస్తారు. కాబట్టి, వాళ్ల ఉపన్యాసాలని బట్టి ఎక్కడికి బదిలీ అవుతున్నారో, ఎక్కడి నుంచి వస్తున్నారో అని తెలిసిపోతుంది. (వసుంధరా డాక్టరు అలాంటి వేడుకలు తనకు వద్దని నిరాకరించిందిట. అందుకే ఆమెను అంతా మౌనంగా సాగనంపారు.)

'కుర్చీలు తీసుకురా నాగమ్మా.. అలా నిలబడి చోద్యం చూడకపోతే ఆ బల్లపైన టేబిల్‌క్లాత్ పరచరాదుట్రా...' అని అందరికీ పని పురమాయిస్తోంది మాట్రన్ మార్గరెట్. ఈమెకీ ఒక కథ వుందండోయ్. కానీ ఇప్పుడు చెప్పే ధైర్యం లేదు. ఏ మాత్రం పసిగట్టినా గుడ్డతోటి నన్ను మాడ్చేస్తుంది మార్గరేట్. ఇప్పటికే నేనంటే కోపం. ఎప్పుడూ ఆకులూ, పువ్వులూ రాలుస్తానుట. నా మీదుండే పక్షులు రెట్టవేసి ఇబ్బంది కల్గిస్తాయిట. ఇలా ఎన్నో నాపైన ఫిర్యాదులు చేస్తుంది. మహా గయ్యాళి. అందుకే సరదాగా ఆమె నా దగ్గరికి వస్తే ఒక పండుని ఆమె నెత్తిన రాల్చి పరామర్శిస్తాను. ఇక లంకించుకుంటుంది దండకం. నేను సీరియస్‌గా తీసుకుంటేగా బాధపడేటందుకు? నవ్వుకుంటాను.

అరే. అప్పుడే అన్ని పన్లూ పూర్తి చేసేశారే? ఏ మాటకామాటే చెప్పుకోవాలి. మార్గరెట్ ఆధ్వర్యంలో జరిగే ప్రతి పనీ చకచకా జరిగిపోతుంది. శుభ్రంగా కూడా చేయిస్తుంది.

ఆర్.ఎమ్.ఓ. రానే వచ్చింది. లాంఛన ప్రాయంగా జరుగవలసినవన్నీ జరిగిన తర్వాత ఆమె మాట్లాడటం మొదలు పెట్టింది. పేరు శ్యామలా రామన్‌ట. కాస్త నలుపైనా ముఖం కళగానే వున్నది. అరెరే... చూశారా! నేను మర్చేపోయాను. మన శ్యాము. అదే.... నిన్న మొన్నటి దాకా నా ఒళ్లో పెరిగిన పిల్ల. ఎంతగా ఎదిగిపోయింది! ఎన్నాళ్లకి మళ్లీ చూడగల్గాను! శ్యామల... ఈమె కథ చెప్పి తీరాల్సిందే!

ఒకరోజు అర్ధరాత్రి. ఎవరూ చూడకుండా ఒక స్త్రీ నక్కి, నక్కి వచ్చింది. నా చుట్టూ నలుగురైదుగురున్నారు. కానీ జోగుతున్నారు. అంతా కునికి పాట్లు పడుతున్న సమయంలో పసికందుని నా నీడలో పడేసి ఒకే క్షణంలో ఎలా మాయమైందో! నేను దిగ్భ్రాంతి చెందాను. తెల తెల వారుతుండగా పసికందు కేర్‌మని ఏడ్చింది. చుట్టు పక్కల వాళ్లంతా ఉలిక్కిపడి చూసి, పసికందుని ఆస్పత్రిలో అప్పగించారు. ఆ పసికందుకి శ్యాము అని పేరు పెట్టి అక్కడే పెంచారు. ఎప్పుడూ నా చుట్టూ చేతులేసుకుని అల్లీ బిల్లీ తిరిగేది. ఎవరేమి తింటున్నా దబాయించి పెట్టించుకు తినేది. అలా పెరిగి పెద్దదై.. డాక్టరై ఈనాడు ఇలా వచ్చింది. సర్కారు వారు ఈమెని డాక్టరుకి చదివిస్తున్నారని విన్నాను. విశాఖపట్టణంలో డాక్టరుగా వుండేదని తెలుసు. ఎంత తమాషాగా వుంది.

శ్యామల వచ్చి అప్పుడే ఆరునెల్లు గడిచిపోయాయి. ఆమె వచ్చినప్పటి నుంచీ ఆస్పత్రిలో ఎన్నో మార్పులు జరిగిపోతున్నాయ్. కొత్త కొత్త పరికరాలు తెప్పిస్తోంది. కొత్త ఆపరేషన్ గదులు కట్టిస్తోంది. అన్ని పనులూ అతి శుభ్రంగానూ, క్రమబద్ధంగానూ జరిగిపోతున్నాయి. తాగుబోతు సులేమాన్‌ని మార్చి సైన్యంలో నుంచి వచ్చిన ప్రీతంసింగ్‌ని వాచ్‌మాన్‌గా నియమించింది. ఇంకా చాలా మందిని బదిలీ చేయించింది. ఆమెను చూసి అందరూ హడిలిపోతున్నారు. ఔను మరి. అలాగే

## వనిత మాటల కొలువు-135

**సరైన సమాధానం :**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 మా | 2 షి | క | ము | | 4 క | వి | |
| 6 పు | కా | రు | | 7 గ | ల్లి | భా | 8 మ |
| | 9 రు | జ | ము | | కా | | ము |
| 10 బై | | | | 11 వా | డు | | చ |
| 12 బి | రు | దు | | ర | | 13 ఊ | రి |
| లు | | | 14 అ | బా | | 15 పా | త్ర |
| | 16 ం | 17 ప | | సి | | యం | |
| 18 ఓ | ఘు | గ | ల్లు | | 19 చ | ము | రు |

**నిబంధనలను అనుసరిస్తూ, ఈ సమాధానంతో సరిపోయే సమాధానం రాసినవారు 51 మంది లాటరీ పద్ధతిలో విజేతలుగా ఎన్నికైనవారు :**

**1. పి. పార్వతి, విజయనగరం**
**2. హ విచిత్రలత, అనంతపురం**
**3. అలవర్తి హైమవతి, నందివెలుగు**
**4. సంధ్య మోనిక, చిత్తూరు**
**5. ఎమ్. రేణుక, హైదరాబాదు**


**బహుమతి మొత్తం రూ. 200 లు వీరికి** సమానంగా పంచి అందజేస్తున్నాము.

**తక్కినవారు :**

ఎమ్. మంజుల, కొత్తగూడెం; సి. హెచ్. పద్మావతి, గుంటూరు; షి. శ్రీదేవి, కడప; వి. రేవతి రత్నకుమారి, హైద్రాబాదు; ఎమ్. ప్రభావతి, కడప; కె. శ్రీలక్ష్మి, భీమవరం; సి. సుచరిత, వనస్థలిపురం; వీణాస్రవంతి, సిరిసిల్ల; పి. కల్పవల్లి, చిత్తూరు; టి. అహల్యాదేవి, హనుమకొండ; లక్ష్మీకాంత, గుంటూరు; గీతాదేశాయి, ప్రొద్దుటూరు; ఎల్. సత్యవతిదేవి, కొత్తగూడెం; బి. పద్మామోహన్, గుత్తి; డి. ఉషారాణి, అనంతపురం; కొమ్మూరు సుభద్రాదేవి, మచిలీపట్నం; పి. అన్నపూర్ణ, విజయవాడ; ఎమ్. ఝాన్సీలక్ష్మి, గొల్లపూడి; వాస్తు అంజనీ రామచంద్ర, నెల్లూరు; కె. సరోజ, నల్లజర్ల; టి. జ్యోత్స్న, ఏలూరు; భాగ్యలక్ష్మి పనాస, సికింద్రాబాదు; ఇ. శశిరేఖ, హైద్రాబాదు; సి. వీణసమీర, హైద్రాబాదు; ఎస్. జ్యోతి, పుంగనూరు; టి. ఎస్. ప్రమీల, తిరుపతి; పి. కనకవల్లి, విశాఖపట్నం; బి. హెచ్. దేవీప్రసాద్, విజయనగరం; పి. సుబ్బరత్నం, కడప; జి. భ్రమరాంబ, కర్నూలు; ఎ. పూర్ణిమ, రాజమండ్రి; వి. నళినీ జగదీశ్, గుంటూరు; కె. ఎల్. తులసి, కంచర్లపాలెం; కె. జి. విజయారెడ్డి, కర్నూలు; గంటి రోహిణి పద్మ, ఆదోని; బి. కామాక్షి, విజయనగరం; జె. కుసుమకుమారి, కాకినాడ; జె. పద్మ, విజయవాడ; కె. సూర్యవల్లి, మంగుళూరు; పి. లక్ష్మిపార్వతి, కాకినాడ; కె. ఎస్. సుందరి, హైద్రాబాదు; కె. వెంకటలక్ష్మి, తాళ్ళపూడి; ఐ. మంజులత, హైద్రాబాదు; ఎమ్. జానకి, కడప; వి. వెంకటవర్ధమ్మ, కడప; డి. సరోజ, భీమవరం.

'గాలి పడగలు-నీటి బుడగల' నుంచి 'స్వర్ణసీత' వరకూ లత దాదాపు వంద పుస్తకాలు వ్రాసినా, ఆమె కంఠం ఆకాశవాణి ద్వారా కొన్నేళ్లపాటు రోజూ వినవచ్చినా, అశేష ఆంధ్రపఠితలకు ఆమె పేరు, రచనా రుచీ తెలిసింది వారం వారం ఆంధ్రప్రభ వీక్లీలో ఆమె చేసిన ఊహాగాన సభలద్వారానే.

ఆమెకు సన్మానాలు, పతాకాలూ, పతకాలూ కొత్తకాదు. అయినా కళాభారతి వారు మద్రాసులో మార్చి ఆరవ తేదీన వాణీ మహల్లో జరిపిన సన్మానంలో ఒక ప్రత్యేకత వున్నది. లాలిత్యం. వేదికంతా మనుషులతో నింపక ఆ తరువాత యెడతెగని ప్రసంగాలతో ప్రజను చంపక కార్యక్రమం సుస్నితంగా రచయిత్రి కె.రామలక్ష్మి కార్యదర్శి నరసింహారావు, అధ్యక్షుడు రామమోహనరావు ప్రసంగ, సన్మానపత్ర పఠన, పుష్ప మాలాలంకరణలతో సూక్ష్మంగా సాగి లత ఉపన్యాసానికి తావిచ్చి సుమితా బాలచంద్రన్ భరత కళా ప్రదర్శనతో ముచ్చటగా ముగిసింది.



రామలక్ష్మి నాందీ వచనం పలుకుతూ, లతగురించి యెన్నో విషయాలు చెప్పి, ఆమె అమాయకురాలు రామాయణ విషవృక్షఖండన చేయవలసిన ఉమ్మడి బాధ్యత తనపై వుందనుకొని చేసిందీ, చేయవలసిన అవసరమేమున్నదీ, గౌరవనీయమైన వాటి గురించి అటువంటి తెగనాడే రచనలుచేసి తమకు ఘనత ఆపాదించుకునే ప్రయత్నాలు చేసే వారు చేస్తూనే వుంటారు అన్నారు.

వారం వారం యింత మేటరిచ్చి యిన్ని పేజీలు నింపాలని వ్రాయడం, పబ్లిషరు యిచ్చిన డబ్బుకు తగ్గ నిడివి గల నవల వ్రాయాలి కదా అని వ్రాయడం—యివి వేరు. ఎంతోమంది పూజ్యభావంతో చూసే గ్రంథాన్ని పాత్రలను వింతగా వ్యాఖ్యానించినపుడు ఆగ్రహంతో దానిని ఖండించడం వేరు. ఇది కక్కులాగా కల్యాణంలాగా ఆగమన్నా ఆగనిది. పైగా లతను యేమైనా అనవచ్చు అనుకోవచ్చుగాని అమాయకురాలు మాత్రం కాదు. తాను త్రికరణ శుద్ధితో నమ్మే విషయాలను ధైర్యంగా ప్రతిపాదించి దానికి వైరులన్న వారిని దృఢంగా ప్రతిఘటించే ధీశాలి.

'ఈనాటి సాహిత్యపు విలువల గురించి ప్రసంగించు' అన్న పరిచయోపన్యాసకురాలి నియంతృత్వ సూచన మేరకు లత నేటి సాహిత్యం దిగజారుతున్న తీరుని రెండు ఉదాహరణలతో యెత్తి చూపించారు. వ్యాఖ్యానించలేదు.

ఆ తరువాత 'స్వర్ణసీత' గురించి ప్రసంగించినా కె.రామలక్ష్మి అంతకుముందే అన్నమాట—విసరిన విశిఖం-'స్వర్ణసీతే' యే మగరచయితదో అయివుంటే వారం వారం సంపాదకీయంగా దీనిని పైకెత్తి సంచలనం కలిగించి వుండేవారు. స్త్రీది కనుక తటస్థంగా ఊరుకొన్నారు—అన్నమాట గురించి ప్రస్తావించలేదు.

అన్ని భాషలకంటే తెలుగే, తెలుగులిపే ప్రాచీనమని, కౌసల్య తెలుగువారి ఆడబిడ్డనీ, సీతాపహరణానికి ముఖ్యకారణం శూర్పణఖ రాజ్య కాంక్షనీ, 'స్వర్ణసీత'లో చెప్పినవే పునరుద్ఘాటించారు. వ్యవధి లేక కాబోలు వివరించలేదు. రాముడు శంబూకుని వధించటానికి కారణం కులం కాదనీ రాజకయ్యమనీ చెప్పారు. బోధపడని విషయం. రాజకీయంగా చంపితే నేరం కాదా?

లత వ్రాసిన మొదటి పది పన్నెండు నవలలూ, 'వారిజ', 'పనకిన్నెర', 'నీలినీడలు', 'రక్త పంకం', 'అది మధ్యాంతాలలో', 'చరిత్రశేషులు', 'కాలంకరచిన కడపట' యిత్యాది చదివి, ఆ తరువాతివి స్థాలీ పులాకంగా చూసి, 'మోహనవంశి' పదేపదే మననం చేసుకొని, 'స్వర్ణసీత' కొన్ని వారాలు గమనించిన తరువాత నాకు తోచిన విషయం—చదువుకొన్న వ్యక్తిగా కాదు చదవనేర్చిన వ్యక్తిగా మాత్రం—యివన్నీ ప్రతిభా వ్యుత్పత్తులూ, మేధా సంపదా, బహు విషయ పరిజ్ఞానం, చదివించే రచనా శైలీ గల యెవరైనా వ్రాయగలరు. కొందరనుకొన్నట్లు 'స్వర్ణసీత' వాల్మీకమూ కాదు. వాస్తవమూ కాదు. ఎన్నో రామాయణ గాథలలో నిక్షిప్తంగా వున్న విషయాలు యేర్చి ఊహాసూత్రానుగుణ్యంగా గుదిగ్రుచ్చిన ఒక మేధావి వ్యాఖ్యానం.

ఇన్ని రచనలలో, యిది స్త్రీయే వ్రాయగలదు, యిది లతే చేయగల రచన అని గట్టిగా అనిపించే రచన ఒకటే. 'మోహన వంశి'. అలా భగవదనుసరణ చేయగలగాలీ అంటే జారిణిలా సంఘాన్ని సిగ్గునీ, కుటుంబాన్ని నియమాన్ని త్రోసిపుచ్చి, వదలి, ఉపేక్షించి ఉల్లంఘించి యెడతెగని వ్యామోహంతో ఆ భగవత్స్వరూపం వెంటపడాలి. ఆ వెలుగుని తుదముట్టించాలి. ఆ వేడిని తనలో యిముడ్చుకోగలగాలి. ఇవన్నీ చేయడానికి ఆ కృష్ణమాధుర్యంతో విచ్చల విడిగా విహరించగలగాలి. ఆ విశృంఖ 'లత'కే వున్నది ఆ స్తోమత. ఆ లాలిత్యం స్త్రీకే వుంటుంది. ఇక లోకాపవాదమా, దానికే ముంది రాధనే అన్నారు కాకులు 'స్వైరిణి' అని.

జయదేవుడూ పోతనామాత్యుడు లీలా శుకుడు యెన్నో వ్రాసినా వాటి గుణ గణాలెంతటివైనా కాలం యెన్నేది గీతగోవిందాన్ని భాగవతాన్నీ కృష్ణ కర్ణామృతాన్నీ అలానే మోహనవంశిలతను కూడా. ఆమెను సాహిత్య లోకంలో అద్వితీయను చేసి, ఆమె పేరు చిరంజీవి గావించేది యీ కృష్ణ మధురోహాగానమే!

—వి.ఎ.కె.

వుండాలి. ఇన్నాళ్లూ సోమరిపోతులల్లే తిరిగారు. ఇప్పుడు సరిగా పని చేయమంటే ఏడుపు. మార్గరెట్‌ని కూడా ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగిస్తోందిట. నేను చేయలేని పని నా కూతురులాటి శ్యాము చేస్తోందని, నా కలలన్నిటినీ నిజాలు చేస్తోందనీ నాకెంతో సంతోషంగా వుంది. ఎంతైనా ఈ ఆస్పత్రిలో పుట్టి పెరిగిన పిల్ల. ఆ మాత్రం అక్కర చూపవలసిందే కదా! మెయిన్ గేటు నుంచి అందమైన బాట, దానికిరువైపులా పచ్చని లాన్, అంచులంబడి ఎర్రని మెట్టతామర మొక్కలు. ఆస్పత్రిని చూడగానే ఎంతో అందంగా కనబడేట్టు మార్చి వేసింది.

ఇంజనీర్లు, మేస్త్రీలు, టేపులు తీసుకుని కొలుస్తున్నారు. ఇటువైపు కూడా చాలా ఖాళీ స్థలం వుంది. ఏదైనా తోట వేయిస్తుందేమో!

ఆలోచిస్తూ వుండగానే డాక్టరు శ్యామల సపరివారంగా వచ్చి నా దగ్గర నిలబడింది. ఎండలో ఇంజనీర్లతో పాటు తిరిగిన శ్యాము బాగా అలిసిపోయింది. ముఖమంతా చెమట. నాకు చాలా జాలేసింది. గట్టిగా వీచి చల్లని గాలి తెప్పించాను. చెమటకి తడిసిన ముంగురులని సరిచేసుకుంటూ నా వైపు కృతజ్ఞతతో తలెత్తి చూసింది. ఆ ఒక్క చూపుకే నా ఒళ్లు పులకరించింది. నాగమ్మ తెచ్చిన కుర్చీలో కూర్చుంటూ 'నాగమ్మా! ఇదేమిటే? ఇక్కడంతా సరిగ్గా ఊడవడం లేదా? ఇంత చెత్తగా వున్నదేమిటి?' కళ్లు చిట్లిస్తూ నాగమ్మని గదమాయించింది. నాగమ్మ పెద్దదైపోయింది. నా చుట్టూ అసహ్యంగా వుంచినా పోనీ లెమ్మని నేనూరుకుంటున్నా. ఆమె ఆరోగ్యం కూడా అంత బాగుండటం లేదు. ఎప్పుడూ దగ్గుతోంది. 'నేను ఊడ్చానమ్మాగారూ, ఐనా ఈ ఎదవ సెట్టు ఎప్పుడూ ఆకులు రాలుస్తుంటది. నేనెంత కని సావనమ్మా' అన్నది దగ్గునాపుకుంటూ. నేను వెధవ చెట్టునా? ఏయ్ నాగమ్మా! నీకు చీటీ చింపాలే. నేనేమో అనుకున్నాను గానీ, నీకెంత పొగరు?

"కాదులే నాగమ్మా! ఇక నువ్వు పెన్షన్ పుచ్చుకోవలసిందే. రేపటి నుంచీ నువ్వు పనిలోకి రాకు. రెండు నెలలన్నా సెలవు పెట్టి ఆరోగ్యాన్ని గమనించుకో అంతలో రిటైరైపోతావు.' నా మనసులోని మాటలు శ్యామల నోటి వెంట విని మనసారా దీవించాను సంతోషంగా.

"అంత మాటనకమ్మా! నా జీవితాంతం ఈడనే సేవచేయాలనుకున్నాను. నన్ను పొమ్మనకమ్మా. నీకు పున్నెముంటది గానీ' నాగమ్మ ఏడుపుని చూసి 'బాగా కావాలి' అనుకున్నాను కసిగా.

"సేవ చెయ్యాలంటే వయస్సు, ఉత్సాహం, ఆరోగ్యం వుండాలి. నీలాటి ముసిలివాళ్లు ఏం చేయగలరు? మీకు ఇంకొకళ్లు చెయ్యాలి సేవ" అందరూ పకపకా నవ్వారు. నాకూ నవ్వొచ్చింది. మార్గరేట్ కూడా నవ్వింది. ఆటలకి ఆమె ఒకపండు కాయని ఆమె నెత్తిన గట్టిగా వేశాను. మార్గరెట్ ఉలిక్కిపడి 'ఛీ.. వెధవ చెట్టు—న్యూసెన్స్' అని కస్సుమంది. అంతా ఇప్పుడు మార్గరెట్‌ని చూసి పకపకా నవ్వారు. 'ఏమిటది?' గంభీరంగా అడిగింది శ్యామల. 'ఈ చెట్టు నిజంగా న్యూసెన్స్ డాక్టర్! అందరినెత్తినా ఏదో ఒకటి రాలుస్తూనే వుంటుంది.' అన్నది మార్గరెట్. శ్యామల కూడా చిరునవ్వు చిందించింది. అప్పుడు చూడాలి ఆమెను. ఎంతటి గాంభీర్యం! ఎంత హుందాతనం! శ్యామలని చూస్తే చాలా ముచ్చటేస్తోంది. మనస్సెంతో ఉత్సాహంతో ఉరకలు వేస్తోంది. ఏదో చెప్పలేని ఆనందం. తన్మయత్వం. నా చుట్టూ ఒక పదిమందైనా వుంటారు. అందరినీ చల్లగాలితో ఆహ్లాదపరుస్తూ, నన్నుని ఈలపాట పాడుకుంటూ రాత్రి గడిపాను. మంచుపడే రోజులేమో... బాలభానుని లేత కిరణాలతో పులకిస్తూ ముత్యాల సరాల్లా నన్నలంకరించిన మంచు బిందువులని చూస్తుంటే సరదాగా వుంది. ఒక్కసారి ఒళ్లు విరుచుకున్నాను. కింద కునికి పాట్లు పడుతున్న వాళ్ల నెత్తిన నీటి బొట్లు పడినట్లున్నై. ఉలిక్కిపడి లేచిన వాళ్లని చూసి చిలిపిగా నవ్వాను. అంతలో ఎక్కడి నుంచి వచ్చిందో నాగమ్మ. కళ్ల నీళ్లు పెట్టుకుంటూ పసుపు పూసి నాకు బొట్లు పెడుతోంటే ఆశ్చర్యమేసింది. ఏమిటి? నాగమ్మకి హఠాత్తుగా నా మీద ఇంత ప్రేమ పొంగుకొచ్చింది! ఒక్క క్షణం ఆలోచించాను. అర్థమయింది. పాపం దాన్ని ఇంటికి పంపేస్తున్నారు కదా! అందుకే శాశ్వతంగా ఈ చోటు వదిలి పెట్టి వెళ్లి పోతున్నామని, నాకు బొట్టు పెట్టిపోతున్నది. నా మీద ముసలమ్మకు ఎంత ఆపేక్ష! ఛ. నిన్న నేను కూడా అపార్థం చేసుకున్నా. నాగమ్మ నిజంగా వెళ్లిపోతే నాకెంత వెలితిగా వుంటుంది? నాకూ బాధేసింది. ఇంకెప్పటికి చూస్తానో...

సులేమాన్ కూడా వస్తున్నాడు. నాగమ్మని చూట్టానికి కాబోలు. నిజమే... వాళ్లిద్దరూ మంచి స్నేహితులు. డాక్టరు శ్యామల, ఇంజనీరు, కొందరు పనివాళ్లూ పనిముట్లతో సహా నా వైపుకే వస్తున్నారు. అబ్బ! వీళ్లకి సమయ సందర్భాలుండవు. నా మనసే అసలు బాగుండలేదు. ఇప్పుడు వీళ్లిక్కడ మీటింగ్ వేరే పెట్టుకుంటారు కాబోలు. నాకు చిరాకేసింది. అంతా నా చుట్టూ జేరి కట్టబోయే వార్డుల గురించి కాసేపు చర్చించుకుని, 'ఇక పని ప్రారంభించండి' అని చెప్పి శ్యామల వెళ్లిపోయింది. నా చుట్టూ గట్టు కట్టాలని చాలా సంవత్సరాలుగా మాటలు జరుగుతున్నాయి. నా తల్లి ఆ పని గానీ చేయిస్తోందా? ఏమిటో పెద్ద దాన్నైపోయాను. ఇక ఇవన్నీ నాకెందుకు?

నా చుట్టూ వున్న వాళ్లని తప్పుకోమని హెచ్చరిస్తూ గొడ్డలి తీసుకుని నన్ను ఒక్క వేటు వేసినప్పుడు గానీ నాకు బోధపడలేదు. ఇదేమిటి? అందరి గురించీ విషయాలు సేకరించే నాకు నన్ను హతమార్చాలని జరిగిన కుట్ర తెలియక పోయిందే? ఇవాళతో నా బ్రతుకు పూర్తయిందన్న మాట. అందుకేనా నాగమ్మ నాకు బొట్టు పెడుతూ ఏడ్చింది? నేనెంత అమాయకురాలిని? ఎవరికేమి అపకారం చేశానని నాకీ శిక్ష?

నా చుట్టూ జనం గుంపులు గుంపులుగా జేరి నా సేవ గురించి శ్లాఘిస్తోంటే మార్గరెట్ మాత్రం 'ఏమో బాబూ! పాడు చెట్టు! దీని వల్ల న్యూసెన్స్ తప్ప నాకేమీ ఉపయోగం కనబడలేదు. ఏ మామిడి చెట్టో, చింత చెట్టో అయినా ఇంచక్కా కాయలని కోసుకోవచ్చు' అన్నది. 'మార్గరెట్! నన్ను క్షమించు. నిన్నిన్నాళ్లూ అల్లరి చేసి ఏడ్పించాను. నాకు ఆఖరి క్షణాలు ఆసన్నమయ్యాయి. నన్నేమీ అనకమ్మా!'

ఒంటి పైన పడే ఒక్కొక్క దెబ్బకీ తల అదిరిపోతోంది. కానీ ఏం చేయగలను? మధ్యాహ్నం రెండు గంటలైనా నేను కిందపడలేదు. నా నీడనే అంతా కూర్చుని భోజనాలు చేసి, మళ్లీ మొదలు బెట్టారు గొడ్డలితో కొట్టటం. నాలోని శక్తి చాలా వరకూ తగ్గిపోయింది. నన్నాశ్రయించుకుని ఉన్న పక్షులు గోల గోలగా అటు ఇటూ ఎగురుతున్నాయి. గూళ్లల్లోని గుడ్లనీ, పసిపిల్లలనీ కాపాడేదెలాగా అని దిగులుగా, పిచ్చిగా కూతలు పెట్టుకుంటూ అటూ ఇటూ ఎగురుతున్నాయి. గాయపడ్డ నా శరీరం నుంచి రసిక ధారాపాతంగా కారుతోంది. నేను అశక్తురాలనై పోయాను. సాయంత్రం నాలుగైంది. ఇంకో అరగంటలో నేను క్రిందికి ఒరిగిపోతాను. ఇన్ని సంవత్సరాలుగా ఠీవిగా నిలబడి, చేతనైనంత వరకూ పరులకు ఉపకారం చేసిన నేను ఖండ ఖండాలుగా నరకబడి, ఎవరెవరి ఇళ్లల్లోనో దహించి పోతాను. అదిగో శ్యామల. నావైపే వస్తోంది. హుఁ. ఇన్నాళ్లూ ఆమెని నా బిడ్డగా తలచి, ఎంతో వాత్సల్యం చూపించాను. చివరికి ఆమె మూలంగానే అసువులు కోల్పోవలసిన పరిస్థితి వచ్చింది. ఎంత విచిత్రం? ఐనా నాకామె మీద కోపం రావడం లేదు. ఈ ఆస్పత్రిని అభివృద్ధిపరచాలని ఆమె కంకణం కట్టుకున్నది. ఆ బృహత్కార్యంలో తల్లిలాటి నన్ను బలివ్వడానికి కూడా వెనకాడలేదు. అంతిమ దశలో జ్ఞానోదయం కల్గుతోంది. నేనిన్నాళ్లూ ఒక వార్డు కట్టే స్థలాన్ని ఆక్రమించుకుని వున్నాను. నేను బతికి వున్నప్పుడే కాకుండా చనిపోయి కూడా మానవ సేవకి ఉపయోగపడబోతున్నానన్న మాట. కొద్ది రోజుల్లో ఇక్కడొక పెద్ద వార్డు లేస్తుంది. ఎంతో మంది తల్లులు, పిల్లలు చికిత్స పొంది బాగుపడతారు. నా చావు సామాన్యమైనది కాదు. ఒక మహత్తర కార్యం కోసం చేసే బలిదానం. నేనెంతో మంది మనుష్యుల కన్నా చెట్టు చేమలకన్నా ధన్యజీవిని. అవును. నేను ధన్య జీవిని. కొందరి హాహాకారాలు వినిపిస్తూవుంటే,నా పయనం ఎమిటో గమ్యం ఎక్కడికో తెలియక కళ్లు తిరిగి అమాంతం నేలకొరిగాను. □

## పోటీ క్విజ్—10 ఫలితాలు

సరైన సమాధానాలు :

**1.** మల్లవరపు విశ్వేశ్వరరావు **2.** భూమధ్య రేఖా ప్రాంతం **3.** జుస్కోత్యాబే **4.** బంకిం చంద్రఛటర్జీ **5.** బేలూరు **6. 1565 7.** విజయలక్ష్మి పండిట్

**సరైన సమాధానం రాసినవారు ఐదుమంది.**

**1. ఎమ్. మంజుల, ఖమ్మం**

**2. బి. అచ్చాయమ్మ, తెనాలి**

**3. వెలగా శ్యామల, మాచవరం (గుంటూరుజిల్లా)**

**4. సి. రోహిణి, చిత్తూరు**

**5. పి. వి. ఎస్. ప్రభావతి, నరసాపురం**

**బహుమతి మొత్తం రూ. 75లు వీరికి సమానంగా పంచి అందజేస్తున్నాము.**